COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : మార్చి 2, 2017.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి.

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 90/-లు, వాణిజ్య సిలిండర్ ధర రూ. 148.50/-లు పెంచడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వాణిజ్య వినియోగ సిలిండర్ ధర పెంపుదల కూడా అంతిమంగా సాధారణ ప్రజలమీదే పడుతుంది. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతున్న నేపథ్యంలో పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం ప్రజలను నిలువునా కొల్లగొట్టడమే. దేశంలో ఉన్న అపారమైన సహజవాయు నిక్షేపాలను రిలయన్స్ వంటి బడా కంపెనీలకు కట్టబెట్టి ఇప్పుడు గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ప్రభుత్వం యొక్క నైజాన్ని, గుత్త సంస్థలకు ప్రజల సంపదను కట్టబెట్టే స్వభావం బట్టబయలయ్యింది. మోడీ ప్రభుత్వపు మాటల గారడీకి ఆచరణలో చేస్తున్న దోపిడీకి ఏమాత్రం పొంతన లేదని స్పష్టమైంది. ప్రజలపై కేంద్ర ప్రభుత్వం వేసిన గ్యాస్ భారాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలపాలని కోరుతున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి